క్లుప్తంగా

సర్వేలో అంగవైకల్య వివరాలు సేకరించాలి



బోధన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో 21 రకాల వైకల్యాలను కోడ్‌లో కేటాయించి, దివ్యాంగుల వివరాలు సేకరించి నమోదు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి యేశాల గంగాధర్ డిమాండ్ చేశారు. సర్వే పత్రంలో దివ్యాంగులకు సంబంధించిన వివరాలు సమగ్రంగా లేవని అన్నారు. ఈమేరకు సోమవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ ఆఫీసు ఎదుట వేదిక జిల్లా, మండల ప్రతినిధులు ధర్నా నిర్వహించి సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు వినతిపత్రం అందించారు. వేదిక జిల్లా అధ్యక్షుడు గైని రాములు , ప్రతినిధులు రాంపటేల్, షేక్ నజీర్, నాగమణి, బొర్ర సాయిలు, బద్దం లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఎండీఎం కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నుంచి ఇటీవల తొలగించిన ఎండీఎం కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఎండీఎం కార్మికులను తొలగించడం పట్ల సీఐటీయూ నాయకులు సోమవారం ఎంఈవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు నూర్జహాన్, పల్లెపు వెంకటేష్ మాట్లాడుతూ.. హెచ్ఎం కక్షగట్టి ఎండీఎం కార్మికులను వంట చేయనీయకుండా కొత్తవారిని పెట్టుకోవడానికి చూస్తున్నారని ఆరోపించారు. కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. అనంతరం ఎంఈవో, తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రం సమర్పించారు. నాయకులు ఎల్లయ్య, రవి, సాయిలు, గంగాధర్, భూమన్న, ఎండీఎం కార్మికులు పాల్గొన్నారు.

హక్కుల రక్షణ కోసం పోరాడుదాం



నందిపేట్ (ఆర్మూర్): అమరవీరుల స్ఫూర్తితో పేదల హక్కుల రక్షణ కోసం పోరాడాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి దాసు పిలుపునిచ్చారు. మండలంలోని వెల్మల్ గ్రామంలో అరుణోదయ జిల్లా కార్యదర్శి అబ్దుల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాట్లాడుతూ.. సమ సమాజం కోసం అమరవీరుల ఆశయ సాధన కోసం ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. నాయకులు చాంద్ పాషా, కుషాలు, మొయినుద్దీన్, ఆశీర్వాదం, భాస్కర్, కంచెట్టి గంగాధర్, కుబీర్ పాల్గొన్నారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని క్షత్రీయ కళాశాల సమీపంలో సోమవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు ఏడీఈ కృష్ణ తెలిపారు. మహాలక్ష్మీ కాలనీలో లోఓల్టేజీ సమస్య ఉందని కాలనీవాసులు లైన్‌మాన్ సంతోష్‌నాయక్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో విద్యుత్‌శాఖ అధికారులకు లోఓల్టేజ్ సమస్య ను వివరించారు. 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్ తొలగించి 160కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించామని అన్నా రు. ఏఈ అర్షితరెడ్డి, డివిజన్ సబ్ ఇంజనీర్ ద్వి, జెఎల్ఎం జోసెఫ్ పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సేవలపై అవగాహన పెంచుకోవాలి

బోధన్: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న ఉచిత న్యాయ సేవలపై మరింత అవగాహన పెంచుకోవాలని బోధన్ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి రవి కుమార్ సూచించారు. న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణ కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. నిరుపేద బడుగు బలహీన వర్గాల వారికి, నిస్సహాయులు, బాధితులకు సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. సత్వర న్యాయం కోసం లోక్ అదాలత్‌లో రాజీపడే కేసులు పరిష్కరించబడుతాయన్నారు. సీనియర్ సివిల్ జడ్జి అజయ్‌కుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమ్మయ్య, బార్ ప్రతినిధి కోటేశ్వర్‌రావు ఉన్నారు.

సర్వేపై అపోహలు వద్దు

- ప్రజలు వివరాలు అందించి అధికారులకు సహకరించాలి
- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి
- పలు గ్రామాల్లో సర్వే తీరును పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారులు



బోధన్ పట్టణంలో సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్



నవీపేటలో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

సాక్షి నెట్‌వర్క్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేపై అపోహలు వద్దని, ప్రజలు సర్వే బృందం అధికారులకు వివరాలు అందించి, సహకరించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సూచించారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే సోమవారం కొనసాగింది. ఆయా మండలాలు, గ్రామాల్లో సర్వే తీరును పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. నవీపేటలోని సుభాష్‌నగర్ కాలనీలో చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేదలకు సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూర్చేందుకు, రిజర్వేషన్ల ప్రాతిపదికన ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కుల గణన సర్వే ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అంతకు ముందు మండల కేంద్రంలో పలువురు లబ్ధిదారుల కుషాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. మోకన్‌పల్లి గ్రామంలోని కేజీబీవీని డీఈవో అశోక్‌తో కలిసి తనిఖీ చేశారు. నాణ్యమైన బోధన చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఆర్మూర్‌లో సర్వేను మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. బోధన్‌లో, రెంజల్ మండల సాటాపూర్లో సర్వే తీరును అదనపు కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా అధికారులు సర్వే నిర్వహించాలన్నా రు. సర్వేకు ప్రజలు సహకరించాలని బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. సర్వేకు సంబంధించిన ఏమైన సందేహాలు ఉంటే హెల్ప్‌లైన్ నెంబర్ 94402 66800కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రప్రసాద్, సబ్‌కలెక్టర్ వికాస్ మహతో, కమిషనర్ వెంకట నారాయణ తదితరులు ఉన్నారు.



ఆర్మూర్ పట్టణంలో..



వన్నెల్(బి) గ్రామంలో..



సుర్భిర్యాల్ గ్రామంలో..

ఆధ్యాత్మికం..

■ లింబాద్రిగుట్టలో ఎమ్మెల్యే పూజలు



మోర్తాడ్: భీమ్‌గల్ మండలంలోని లింబాద్రి నర్సింహా స్వామిని సోమవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా దర్శించుకున్నారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పద్మగంగ వీరయ్య చారిటబుల్ ట్రస్ట్ భీమ్‌గల్, శ్రీవాసవి ఆర్యవైశ్య సంఘం పల్లికొండ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జలప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. నాయకులు నాగోల్ల లక్ష్మి నారాయణ, పద్మ జగదీశ్వర్, భోగ రాఘవేంద్ర, కొప్పుల నర్సయ్య, భూమేశ్వర్, ప్రభాకర్, పవన్, మరవర్ కృష్ణ, బాబీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

■ శివాలయాల్లో ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై గల శివాలయంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళ భక్తులు పిండితో ప్రమిదలను తయారు చేసి, దీపాలు వెలిగించారు. అర్చకులకు దీపదానం చేశారు. ఆర్మూర్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు.

■ రుద్రూర్ మండలంలో..

రుద్రూర్: మండలంలోని శివాలయాల్లో కార్తీక మాస సోమవారం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని రాజ రాజేశ్వర స్వామి ఆలయం, వీరభద్ర స్వామి ఆలయం, సులేమాన్ నగర్ జీపీ పరిధిలోని గహనిగుట్ట స్వయం భూసవేశ్వరస్వామి ఆలయంలో అన్నపూజ నిర్వహించి, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం ఆకాశ దీపం, పిండి దీపాలు వెలిగించారు.



■ బాల్కొండ మండలంలో..



బాల్కొండ: మండలంలోని శివాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి పూజలు నిర్వహించారు. ముప్కాల్ మండల కేంద్రంలో పడిలేచిన మర్రి చెట్టు వద్ద, కొత్తపల్లి శివాలయంలో, మెండోరా మండలం పోచంపాడ్ శివాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

■ శబరిమలకు సైకిల్‌యాత్ర



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ చెందిన రాజుగౌడ్ స్వామి సోమవారం పెర్కిట్‌లోని కుక్కలగుట్ట ఆలయం నుంచి శబరిమలకు సైకిల్ యాత్ర చేపట్టాడు. ధర్మరక్షణ, గోరక్షణ కోసం మూడోసారి శబరిమలకు సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సైకిల్‌ను మగ్గిడి గ్రామానికి చెందిన నర్సయ్య అందజేశారు.

కష్టాలను ధైర్యంగా ఎదుర్కోవాలి



పెర్కిట్(ఆర్మూర్): విద్యార్థులు జీవన గమనంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంతో ఎదుర్కున్నప్పుడే లక్ష్యాలను చేరుకోగలుగుతారని ఏపీ తెలుగు అకాడమీ మాజీ డిప్యూటీ డైరెక్టర్ సీహెచ్ సుశీలమ్మ అన్నారు. మామిడిపల్లిలో సోమవారం నిర్వహించిన విజయ్ హైస్కూల్ టాలెంట్ షోకు సుశీలమ్మ, టీవీ యాంకర్ ఉదయభాను ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం విజయ్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ అమృతలత అతిథులను సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. హెచ్ఎం కవితా దివాకర్, కిరన్ బాల, వసంత, ప్రభ పాల్గొన్నారు.

ప్రజలు భాగస్వాములు కావాలి

ఆర్మూర్‌టౌన్: ప్రజలు స్వచ్ఛందంగా సమగ్ర కుటుంబ సర్వేలో భాగస్వాములు కావాలని, ప్రతిపక్ష పార్టీలు సృష్టిస్తున్న అపోహలు నమ్మద్దని పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు కోలా వెంకటేష్ అన్నారు. పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సర్వేతో నష్టపోయిన కులాలకు, జనాభా ప్రతిపాదిన న్యాయం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ బీసీలకు అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలో సర్వేను విజయవతంగా చేసి దేశవ్యాప్తంగా కులగణన చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. నాయకులు బట్టు శంకర్, మీసాల రవి, షైక్‌పాషా, ఉస్మాన్, శ్రీకాంత్, బాల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ..

■ డొంకేశ్వర్ ఏవోగా మధుసూదన్



డొంకేశ్వర్(ఆర్మూర్): మండల నూతన వ్యవసాయాధికారి (ఎంఏవో)గా నియామకమైన మధుసూదన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రత్యేక చాంబర్‌ను ఏర్పాటు చేయగా, ఏఈవోలు ఆయనకు స్వాగతం పలికారు. మండల రైతులకు సేవలు అందించడానికి తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని మండల వ్యవసాయాధికారి అన్నారు. అనంతరం ఏఈవోలతో కలిసి ఫీల్డ్‌కు వెళ్లారు.

■ రుద్రూర్ సీఐగా కృష్ణ



రుద్రూర్: రుద్రూర్ సీఐగా రెడ్డిబోయిన కృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా విధులు నిర్వర్తించిన జయేష్ రెడ్డి సెలవులో ఉండగానే బదిలీ అయ్యారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయన నూతన సీఐ గా బాధ్యతలు తీసుకున్నారు.

■ రెంజల్ ఎంఈవోగా ఆంజనేయులు



రెంజల్(బోధన్): రెంజల్ ఎంఈవోగా సోమవారం రెంజల్ హైస్కూల్ హెచ్ఎం ఆంజనేయులు బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్‌ను కలిసి జాయినింగ్ రిపోర్టును అందించారు. ఎంపీడీవో శ్రీనివాస్‌తో పాటు మండల పీఆర్టీయూ ప్రతినిధులు ఎంఈవోతో పాటు మాజీ ఎంఈవో గణేశ్‌రావ్‌కు సన్మానం చేశారు.

■ పోతంగల్ ఎంఆర్ఐ బదిలీ

రుద్రూర్: పోతంగల్ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయిలు బదిలీ అయ్యారు. ఆర్ఐ విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని, ధ్రువీకరణ పత్రాల జారీలో తీవ్ర జాప్యం జరుగుతోందని తదితర ఆరోపణలు చేస్తూ ఇటీవల స్థానికులు ఆందోళన చేశారు. బోధన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు స్పందించి ఆర్ఐని బదిలీ చేశారని స్థానికులు పేర్కొన్నారు. పోతంగల్ నూతన ఆర్ఐగా భాస్కర్ రానున్నట్లు సమాచారం.

సంక్షిప్తం

ఘనంగా సుభాష్ పత్రీజీ జయంతి

నందిపేట్: మండలంలోని వెల్మల్ గ్రామంలో సోమవారం పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ వ్యవస్థాపకుడు సుభాష్ పత్రీజీ జయంతిని సొసైటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ధ్యాన జ్ఞాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయి కృష్ణ రెడ్డి, మాస్టర్ ప్రభాకర్‌రావు, బొడ్డు దయానంద్, లక్ష్మణ్, సుద్దచిన్నయ్య, నరేందర్, భోజన్న, నాగ భూమన్న, గంగాధర్, కిషన్, లక్ష్మి, స్వప్న ఉన్నారు.

పేదకుటుంబానికి చేయూత



మాక్లూర్: మండలంలోని వల్లభాపూర్ గ్రామంలో ఇటీవల ఆటో డ్రైవర్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్ గుండెపోటుతో మృతిచెందాడు. బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం జన్నేపల్లి ఆటో యూనియన్ అధ్యక్షుడు పట్నం సాయిలు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే వ్యాపారవేత్త గైని సుధాకర్ రూ: 15వేలు, బీజేపీ జిల్లా నాయకుడు పోతన్‌కర్ లక్ష్మినారాయణ రూ: 5వేలు, కుర్మ సంఘం యూత్ నాయకులు రూ:16వేలు, జిల్లా కుర్మ సంఘం రూ.11వేలు, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి రూ:5వేలు అందజేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

వర్ని: మండలంలోని జాకోర జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని అక్షిత రాష్ట్రస్థాయి బాలికల హాకీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం ఆలీమ్ సోమవారం తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థినిని ఉపాధ్యాయులు అభినందించారు.

హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లోని బీసీ బాలికల వసతిగృహం వార్డెన్‌పై బీసీ విద్యార్థి సంఘం జిల్లా సెక్రెటరి ద్యాగశేఖర్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. వార్డెన్ విధులను సక్రమంగా నిర్వహించకపోవడంతోపాటు విద్యార్థినులకు నాణ్యతలేని భోజనం పెడుతున్నట్లు ఆరోపించారు. వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు కోరారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి వాలీబాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అబ్దుల్ అజారొద్దీన్, ఉపాధ్యక్షుడిగా ఆల్గోట్ రంజిత్‌కుమార్, కార్యదర్శిగా సీహెచ్ వంశీ, సలహాదారుడిగా బాలుకుమార్, మెంటర్‌గా కిరణ్‌ను ఎన్నుకున్నారు.

క్రీడా దుస్తుల వితరణ

వేల్పూర్: మండలంలోని కుకునూర్ ఉన్నత పాఠశాల బాలికలకు సోమవారం వీడీసీ సభ్యులు క్రీడా దుస్తులను వితరణ చేశారు. వీడీసీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ

కమ్మర్‌పల్లి: మండలంలోని ఇనాయత్‌నగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో నూతనంగా ఉపాధ్యాయురాలిగా చేరిన వినీత సోమవారం విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు అందజేశారు. ఎంఈఓ ఆంధ్రయ్య టీచర్లు పాల్గొన్నారు.

న్యాయవాది మృతిపై సంతాపం

ఆర్మూర్‌టౌన్: నిజామాబాద్ జిల్లా కోర్టులోని సీనియర్ న్యాయవాది తారచంద్ చౌదరి మృతిచెందడంతో సోమవారం ఆర్మూర్ కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సంతాపం తెలిపి, విధులకు గైర్హాజరయ్యారు. అసోసియేషన్ అధ్యక్షుడు నర్సయ్య, ఉపాధ్యక్షుడు శంకర్, చిన్నరెడ్డి, అరుణ్ కుమార్, సుకేష్, లోక భూపతిరెడ్డి, రమేష్, జగదీశ్వర్, మోహన్, వకీల్, గణేష్, పవన్ ఉన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



కోటగిరిలో కలాం చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు



రెంజల్ మైనారిటీ గురుకులంలో విద్యార్థుల నృత్య ప్రదర్శన



ఆలూర్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో నరేందర్

పెర్కిట్/రెంజల్/రుద్రూర్: ఆలూర్ మండల కేంద్రంలోని మైనారిటీ గురుకులంలో సోమవారం దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్, క్రీడా పోటీలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఆలూర్ ఎంఈవో నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. అలాగే రెంజల్ మండలంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో కలాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. పలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎంఈవో ఆంజనేయులు, హెచ్ఎం బహుమతులను పంపిణీ చేశారు. కోటగిరి మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో కలాం జయంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాఠశాలలో కలాం చిత్ర పటం వద్ద ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు.

చేప పిల్లల పంపిణీ



మాక్లూర్‌లో బెస్త సంఘాలకు చేపపిల్లలను పంపిణీ చేస్తున్న మత్స్యశాఖ ఏడీ ఆంజనేయస్వామి



కోటగిరి దామర చెరువులో చేప పిల్లలను వదులుతున్న అధికారులు

మాక్లూర్: మండలంలోని 14 బెస్త సంఘాలకు చేపల పెంపకం కోసం చేపపిల్లలను మత్స్యశాఖ ఏడీ ఆంజనేయ స్వామి ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ శేఖర్ పంపిణీ చేశారు. గ్రామాల వారిగా బెస్త సంఘాలకు అందించిన చేపపిల్లలను వారి చెరువులలో వేసుకుని తగు జాగ్రతలతో పెంచుకుని లబ్ధిపొందాలని మత్సశాఖ ఏడీ ఆంజనేయులు సూచించారు. ఫీల్డ్ అధిరారి లక్ష్మి, ఎంపీవో శ్రీనివాస్, ఏవో పద్మలు పాల్గొన్నారు.

డొంకేశ్వర్(ఆర్మూర్): రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు ఉచితంగా అందజేస్తున్న చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని డొంకేశ్వర్ తహసీల్దార్ నరేశ్ ప్రారంభించారు. ప్రత్యేక వాహనంలో మండలానికి తీసుకువచ్చిన చేప పిల్లలను వివిధ గ్రామాల చెరువుల్లో పోయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భూమేశ్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ భరత్‌రాజ్ రెడ్డి, మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ నగేశ్ పాల్గొన్నారు.

రుద్రూర్: కోటగిరిలోని దామర చెరువులో సోమవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లలను విడుదల చేశారు. తహసీల్దార్ గంగాధర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ హన్మంతు, ఏవో శ్రీనివాస్ రావ్ పాల్గొన్నారు.

పేకాటస్థావరంపై దాడి

ఆర్మూర్ టౌన్ : ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని కోటార్మూర్‌లో కొనసాగుతున్న పేకాటస్థావరంపై దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్ తెలిపారు. పట్టుబడిన వారి నుంచి రూ.26,860 నగదుతోపాటు 7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

సమాచారం..

■ నేడు బోధన్‌లో కంటి వైద్య శిబిరం

బోధన్: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం బోధన్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని సంఘ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మురహరి, రాజేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గం.ల నుంచి మధ్యాహ్నం 1గం.ల వరకు శిబిరం కొనసాగునుంది. ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, విశ్రాంత ఉద్యోగులు, ఆరోగ్యశ్రీ కార్డు లబ్ధిదారులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హెల్త్‌కార్డులు వెంట తీసుకొని రావాలని సూచించారు. వివరాలకు 90001 80036, 91000 43879ను సంప్రదించాలని తెలిపారు.

■ దరఖాస్తుల ఆహ్వానం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌లో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేణు ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈనెల 15లోపు అడ్మిషన్లు పొందడానికి చివరి అవకాశం ఉందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు73829 29785ను సంప్రదించాలన్నారు.

■ లింబాద్రి జాతరకు ప్రత్యేక బస్సులు

ఆర్మూర్‌టౌన్: రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ ఆర్మూర్ డిపో ఆధ్వర్యంలో భీంగల్ లింబాద్రిగుట్ట లక్ష్మీ నర్సింహాస్వామి (కార్తీకమాసం) జాతరకు ప్రత్యేక బస్సులు వేస్తున్నట్లు డిపో మేనేజర్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14నుంచి 17వరకు ప్రత్యేక బస్సులు నడుస్తాయన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 - క (తెలుగు)-11.45 3.05 6.25
అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -9.45

స్క్రీన్-3 - లక్కీ భాస్కర్(తెలుగు)-10.00 1.15 7.30 10.45
బ్లడీ బెగ్గర్(తెలుగు)-4.30

స్క్రీన్-4 - అమరన్ (తెలుగు) - 12.00 3.30 7.00 10.30

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -10.35
లక్కీ భాస్కర్(తెలుగు)-1.30
క(తెలుగు)- 4.30 10.30
జితేందర్‌రెడ్డి(తెలుగు)- 7.30

స్క్రీన్-3 అమరన్ -10.20, 4.20, 10.35
అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -1.30
లక్కీ భాస్కర్(తెలుగు)-7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 అమరన్ -12.00,6.45, 10.15
క(తెలుగు)-3.30



స్క్రీన్-2 అమరన్(తెలుగు)-10.00
అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -1.30
లక్కీ భాస్కర్ -4.15,7.30,10.45

స్క్రీన్-3 సింగం అగైన్ (హిందీ)-10.50
భూల్ భులయ్యా (హిందీ)-2.00
అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -5.00
జితేందర్‌రెడ్డి(తెలుగు)-7.45
క(తెలుగు)-10.45

స్క్రీన్ -4 భూల్ భులయ్యా (హిందీ)=10.00
7.05 - వంచన(తెలుగు)-1.25
బ్లడీ బెగ్గర్(తెలుగు)-4.05
సింగం అగైన్(హిందీ)-10.30

లలితామహల్ దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి లక్కీ భాస్కర్ (తెలుగు)
నటరాజ్ అమరన్ (తెలుగు)
విజయ్ క (తెలుగు)

మాంసం ధరలు

బ్రాయిలర్	ధరలు (కిలోకు)		
		డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,300	వెండి(కిలో)	99,000
22 క్యారెట్స్	75,017		

- నిజామాబాద్ బిజినెస్

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆర్మూర్ సి. ప్రభాకర్ ACO : 9010585333
నిజామాబాద్ అర్బన్ & రూరల్ జి. రాంనాథ్ : 9849180084
బాల్కొండ ప్రదీప్ : 7893150102
బోధన్ ఎ.శివ : 9848956776
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899